# ఏరువాక పదం - 1

మంగళమమ్మా, మా పూజలు గైకొమ్మా
మంగళమమ్మా; మా నాగలినీ కు || మం ||

కష్టమనక భూమి దున్ని
కరువుమాపి; కడుపు నింపి;
సకలజీవ రాశిని, నీ;
చాలున పోషింతువమ్మా || మం ||

కర్షకులను; కరుణ తోడ;
కాపాడుచు; నెల్లప్పుడు
కామితార్థములు నొసంగు,
కల్పవల్లి వమ్మ నీకు || మం ||


మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com